


## చంద్రబాబుకు నెల్లూరులో ఘన స్వాగతం

- బీదా వారి పెళ్లి సందడిలో చంద్రబాబు
- నూతన దంపతులను ఆశీర్వదించిన చంద్రబాబు



**నెల్లూరు, కలెక్టరేట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నెల్లూరులో ఘన స్వాగతం లభించింది. ఆయన మధ్యాహ్నం 1.15 నిమిషాలకు నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు జడ్పి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకున్నారు. హెలిపాడ్ వద్ద రాష్ట్ర పురపాలక పట్టనాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ, స్థానిక ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కందుకూరు ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు, సూళ్ళూరు పేట ఎంఎల్ఏ విజయశ్రీ, ,డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహాశీన్ స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టర్ పట్టాభి రామిరెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎంఎల్ఏ విజయ రామి రెడ్డి జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్,ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టరు కె. కార్తీక్, టీజీపీ స్పెషల్ కలెక్టర్ శీనా నాయక్, కావలి ఆర్డిఓ వంశీ కృష్ణ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర పరిధిలోని గొలగమూడి రోడ్డులో ఉన్న విపిఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ శాసన మండలి సభ్యుడునెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర కుమారుడు వివాహ వేడుకకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి 2 గంటల 18 నిమిషాలకు కనుపర్తి పాడు హెలిపాడ్ నుండి బయలు దేరి ఉండవల్లి వెళ్లారు వీడ్కోలు పలికిన వారిలో మునిసిపల్ మంత్రి నారాయణ, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, బీదామస్తాన్ రావు,ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కలెక్టర్ఆనంద్, ఎస్పీకృష్ణకాంత్ వీడ్కోలు పలికారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు

- జిల్లాలో 7 కాలేజీల్లో పరీక్షలు నిర్వహణ
- 4102 మంది లో 3548 హాజరు
- పరీక్ష కేంద్రాలు వద్ద పటిష్ట బందోబస్తు
- సబ్ కలెక్టర్, కోఆర్డినేటింగ్ అధికారి టీ. శ్రీ పూజ



**నెల్లూరు, కలెక్టరేట్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** నెల్లూరులో ఆదివారం గ్రూప్2 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని సబ్ కలెక్టర్,కోఆర్డినేటింగ్ ఆఫీసర్ టి శ్రీ పూజ తెలిపారు. మొత్తం నెల్లూరు జిల్లాలో మొత్తం 7 కాలేజీల్లో ఈ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించగా దాంట్లో ఉదయం జరిగిన పరీక్షల్లో 4102 మందిలో 3548 హాజరువగా మిగతా 554 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 86.5 పరీక్షలు




జరిగాయని అలాగే మధ్యాహ్నం కూడా పరీక్షలు నిర్వహించగా 4102 మందిలో 3546 మంది పరీక్షలు రాయగా 556 మంది గైర్హాజరయ్యారు. మొత్తం మీద మధ్యాహ్నం 86.4 పరీక్షలు నిర్వహించడం జరిగిందని సబ్ కలెక్టర్, కోఆర్డినేటింగ్ అధికారి టీ.శ్రీపూజ తెలిపారు.

## రాష్ట్రస్థాయి టెన్నీస్‌బాల్ క్రికెట్ చాంఫియన్‌షిప్‌లో రన్నర్‌గా జిల్లా జట్టు




**నెల్లూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త-విద్య** చిత్తూరు జిల్లా చంద్రగిరలో నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్స్ టెన్నీస్ బాల్ క్రికెట్ చాంఫియన్‌షిప్‌లో నెల్లూరు జిల్లాకు చెందిన మహిళా జట్టు రన్నర్‌గా నిలిచి సత్తా చాటారు. అలాగే జిల్లా మహిళా జట్టు కెప్టెన్ సాత్వికరెడ్డి విమెన్ఆఫ్‌ది టోర్నమెంట్ అవార్డును కైవశం చేసుకుంది. విజేతలకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి డాలర్ దివాకర్‌రెడ్డి బహుమతులుఅందజేశారు.క్రీడాకారులను జిల్లా అసోసియేషన్ అద్యక్ష్యకార్యదర్శులు హరిరెడ్డి, యుగంధర్,ఉపాధ్యక్షులు లీలాధర్‌రెడ్డి, నిర్వహణ కార్యదర్శి, అజయ్, హేమంత్‌లు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో జట్టు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ స్థలమేగా.. వేసేయ్ పాగా..!



**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభా త వార్త** : కోవూరు మండలం లోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలు అక్రమా ర్కుల ఆక్రమణలు పెరిగి పో తున్నాయి. ప్రభుత్వ స్థలమే గా ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎవరికి వారు ప్రభు త్వ స్థలాన్ని ఆక్రమించుకుని ద ర్జాగా నిర్మాణాలు చేపడుతు న్నా సంబంధిత శాఖ అధికా రుల్లో ఇసుమంతైనా స్పందన ఉండడం లేదు. ఫలితంగా ఎంతో విలువైన స్థలాలు కబా రాయుల్ల గుప్పెట్లో నలుగుతు న్నాయి. ఇప్పటికైనా ప్రభు త్వం అటువంటి ఆక్రమణలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోవూరు మండలం పడుగు పాడు పంచాయతీ చేపపిల్లల కేంద్రం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొంతమంది దర్జాగా ఆక్ర మించుకుని విడతల వారీగా నిర్మాణాలు చేపడుతున్నారు. ముందుగా నాలుగు కర్రలు నాటి పైన ఒక తడిక వేస్తారు.. కొన్ని రోజులు పోయిన తర్వాత ప్రహరీగోడ నిర్మించుకుని దర్జాగా రేకులు వేసుకుం టున్నారు. దీంతో ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలు గురవుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కండలేరులో 52.396 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),ఫిబ్రవరి23 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో ఆదివారం ఉదయానికి 52.396 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయం నుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 815 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 210 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 190 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1215 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు

## వ్యాయామ పరికరాలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన నారాయణ



**నెల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం** నగర పరిధిలోని 44వ డివిజన్ నందు గల మహ బూబ్ ఖాన్ పార్కు 4వ డివిజన్ శ్రీ రామ్‌నగర్ పా ర్కు,సంతపేట గుంటబడిలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జిమ్ ఎక్విప్ మెంట్ ఏర్పాట్లకు, డిప్యూటీ మేయర్ రూపుకుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ పొత్తూరు శైలజ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నా యకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పిట్టి సత్య నాగేశ్వరరావు, కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, రంగన్న ముఖ్య నాయకులు, నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ నందన్, పలువురు ఉన్నతాధి కా రులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. పిల్లలకు పెద్దలకు వేరుశనగ ప్లే, జిమ్ ఎక్విప్ మెం ట్ ఏర్పాట్లకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ పొంగూరు మంత్రి నారాయణ ఆదివారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మా ట్లాడుతూ నెల్లూరులోని అన్ని పాఠశాలలో ఆట స్థలాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవు అయినా ఒక్కొక్కటి అభి వృద్ధి చేస్తున్నామన్నాడు. 2014-19లో రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేశామని చెప్పా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు 2014లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా పార్కుల్లో పిల్లలు ఆట వస్తువులను పెద్దలకు వ్యాయామ పరికరాలను ఏ ర్పాటు చేశామన్నాడు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభు త్వం వాటి ఆలనా పాలన పట్టించుకోకపోవడంతో వ్యాయామ పరికరాలు తుప్పు పట్టి మూలనపడ్డా యని, వైసీపీ ప్రభుత్వం మున్సిపాలిటీకి ప్రజలు చెల్లిస్తున్న పన్నులను దారి మళ్లించి మున్సిపల్ పార్కులను నాశనం చేసిందని మండిపడ్డాడు. సీఎఫ్ఎంఎస్ నిధులను అడ్డదిడ్డంగా ఖర్చు పెట్టారని ఆయన ఆరోపించారు. 2019లో 5350 కోట్ల నిధులు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి 153 లీటర్ల తాగునీరును అందించాలని సంకల్పించడం జరిగిందని, నారాయణ తెలిపాడు. ఆ నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించాడు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరి గిన అవకతవకలను ముఖ్యమంత్రి చంద్రబాబు అ పార అనుభవంతో గత ఎనిమిది నెలల కాలంలో సరిదిద్దామని వెల్లడించారు. నాలాల్లో చెత్తను తొల గించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రధా నంగా ప్రజలకు రక్షిత తాగునీరు అందించే కార్యక్ర మానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం చెప్పారని వెల్లడించారు. నెల్లూరు నగరంలో మూడు వేల స్ట్రీట్ లైట్లు40 కిలోమీటర్ల మేర కొత్తవి ఏర్పాటు చేశామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రక్షిత తాగునీరు కోసం 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 1100 కోట్లు హట్కో నిధులు తీసు కొచ్చి 90 శాతం పనులు పూర్తి చేశామని నారాయ ణతెలియజేశాడు. ప్రభు త్వం మారడంతో పనులు ఆగిపోయాయని, నెల్లూరు నుండి దోమల రహిత నగరంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. ప్ర స్తుతం 165 కోట్లతో ఆ యా పనులను పూర్తి చేసేందుకు నిధులు తీసుకొస్తామని పేర్కొ న్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి పనులను ప్రారంభి స్తామని, మరో మూడు నెలల్లో నెల్లూరులోని అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ప్లే ఎక్విప్‌మెంట్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి అభివీద్ధి చేస్తా మన్నారు. మున్సిపాలిటీలు స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సి పాలిటీల్లో ప్రజలు కట్టిన పన్నులు వారికే ఖర్చు చే స్తాం. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి ప్రజలు ము న్సిపాలిటీకి చెల్లించిన పనుల ను ఆయా ము న్సిపాలిటీలు అభివృద్ధికే ఖర్చు చేయాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. త్వరలో నెల్లూరు నగరంలో హట్కో నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తాం. సంతపేట గుంట బడిలో మూడున్నర ఎకరాల క్రీడా మైదానం చెత్తాచెదారాలతో నిండి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. గ్రౌండ్లో చెత్తను తొలగించి , క్రికెట్ వాలీబాల్, హాకీ తదితర క్రీడలు ఆడుకునేందుకు వీలుగా గ్రౌండ్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. నేడు మార్నింగ్ వాక్ కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశామని ఆయన తెలియజేశారు.



## మహిళల ఆర్థిక ఎదుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి : ఎమ్మెల్యే



**వింజమూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** మహిళల ఆర్థిక ఎదుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యువజన పథకం ద్వారా ఏపీ ఎస్‌సీసీఎఫ్‌సీఎల్‌టీడీ కార్పొరేషన్ వారి సహకారంతో ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు స్వయం సహాయక సంఘ సభ్యులకు సబ్సిడీతో కూడిన రుణాల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గ మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. మన రాష్ట్రంలో 26 జిల్లాలకు గాను 1732 మంది లబ్దిదారులకు రూ.8కోట్ల 66 లక్షల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఉన్నతి ద్వారా తొమ్మిది కోట్ల 11 లక్షల రూపాయలు రుణం మంజూరు అయిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 19 మంది సభ్యులకు తొమ్మిది లక్షల 50 వేల రూపాయలను సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో ఉన్నతి ద్వారా 17 లక్షల 5 వేలు మంజూరు చేయబడిందని తెలిపారు. ప్రతి యూనిట్‌కి 50 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఈ రుణంతో సభ్యులు చిన్న పాటి వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ గంగా భవాని, స్వయం సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇకనైనా వసతి గృహంలో మరమ్మతులు చేపట్టరా..

- ఇబ్బందికర పరిస్థితుల్లో వంటకాలు- పాటూరు వసతి గృహంలో ఇదీ పరిస్థితి




**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు కోసం ఇటీవల ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేసింది. అందులో భాగంగా కోవూరు సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని వసతి గృహాల్లో మరమ్మతులు కోసం 62 లక్షల మేర నిధులను మంజూరు చేయడం జరిగింది. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులకు ఈ వసతి గృహ మరమ్మతులు చేయించేందుకు టెండర్లు ఆహ్వానించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికి అది జరిగి దాదాపు నెల కావస్తున్నా ఇంతవరకు సంబంధిత సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఎటువంటి మరమ్మతుల పనులు ప్రారంభం అయిన దాఖలాలు లేవు. ఫలితంగా కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని పలు వసతి గృహాల్లో సమస్యలతో విద్యార్థులు, ఉద్యోగులు కాలం వెల్లదీయాల్సిన దుస్థితి ఏర్పడింది.

**- పాటూరకు వసతి గృహంలో తిష్ట వేసిన సమస్యలు** కోవూరు మండలం పాటూరు గ్రామంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో గతంలో ఎంతోమంది విద్యార్థులు ఈ వసతి గృహంలో విద్యనభ్యసించి ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఉత్తమ ఫలితాలకు కూడా ఈ సంక్షేమ వసతి గృహం అప్పట్లో వేదికగా నిలిచింది. ప్రస్తుతం ఈ వసతి గృహంలో 48 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. ఉన్న ఆరు రూములు పూర్తిగా మరమ్మతులకు గురి కావడంతో అప్పట్లో జిల్లా కలెక్టర్ రవిచంద్ర ఇచ్చిన 5 లక్షలతో నిర్మించిన ఒకే ఒక భవనం మాత్రం ఈ విద్యార్థులకు భోజనం తినేందుకు విద్యను అభ్యసించేందుకు నిద్రకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం మరమ్మతులకు గురైన గదిలోనే వంట వారు వంటను వండుతున్నారు. ఎప్పుడు పై కప్పు కూలుతుందనే భయాందోళనతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అదికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉదయగిరి సమగ్ర అభివృద్ధి అందరి లక్ష్యం - మాజీ ఎమ్మెల్యే కంభం



**వింజమూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ఉదయగిరి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మనందరం పని చేయాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో వింజమూరు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారు అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ తరుపున ఉదయగిరి నియోజకవర్గంలో పోటీ చేసిన కాకర్ల సురేష్‌ను ఈ ప్రాంత ప్రజలు హక్కున చేర్చుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా సేవకై ఐశ్వర్యాలను వదలుకొని కోట్లాది రూపాయలు వెచ్చించి, కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా వినూత్నంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి మెట్ట ప్రాంత ప్రజలకు దగ్గరయ్యారన్నారు. అదే సంకల్పంతో ఉదయగిరిని అన్ని రంగాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకెళ్తున్న మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం హేయమైన చర్య అన్నారు. ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మధ్య కాలంలో కొన్ని పత్రికలు, చానల్స్, యూట్యూబ్లో, నిర్ధారణ లేని వార్తలను ప్రచురిస్తున్నారన్నారు. ఉదయగిరి వాసులుగా ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకోవాలే గాని, అడ్డంకులు సృష్టించకూడదన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పని చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు కూడా వీటిని చూసి ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీడియా ప్రతినిధులు కూడా నాయకులతో కాకుండా నేరుగా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకెళ్లి అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ఇక్కడ కష్టాలు అనుభవించి అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాకి వెళ్లి, అక్కడ స్థిరపడి, భరతమాత బిడ్డగా పుణ్యభూమి రుణం తీర్చుకునేందుకు ఇక్కడికి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ఆరోపణలు చేస్తే ఇకపై సహించము అన్నారు. అందరం సమిష్టిగా కృషి చేసి ఉదయగిరిని అన్ని రంగాలుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, మాజీ తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు మంచాల శ్రీనివాసులు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బండారు సత్యనారాయణ, చెరువు ప్రెసిడెంట్ యల్లాల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంట గది నిర్మించారు.. వండడం మరిచారు




**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త** :కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో మధ్యాహ్న భోజన పథకం నిధులతో సర్వశిక్ష అభియాన్ ద్వారా పూర్తిస్థాయిలో వంట గదిని నిర్మించారు. ఒక్కొక్క వంట గది నిర్మాణానికి గతంలో 1.50 లక్షలు నిధులు మంజూరు చేసి 30పైగా వంట గదులు నిర్మాణం చేశారు. అయితే వంట గదులు నిర్మాణం చేశారే తప్ప నేటికీ ఒక్క వంట గదిని కూడా మధ్యాహ్న భోజన ఫథకం ఏజెన్సీలు వాడుకున్న దాఖలాలు లేవు. మెజార్టీ పాఠశాలలు మాత్రం ఈ వంట గదులన్నీ స్టోర్ రూములుగా వాడుకుంటున్నారే తప్ప ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఈ నిర్మాణం చేపట్టిందో వాటిని మాత్రం వాడుకున్న దాఖలాలు లేవు. కేవలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాలలో మాత్రమే ఈ వంట గదిని వాడుకుంటున్నారు తప్ప మిగతా పాఠశాలలు అన్ని నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ స్పందించి ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఈ వంట గది నిర్మాణం చేపట్టిందో వాటికి అవి ఉపయోగించుకునేలా దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హంసవాహనోత్సవంలో శ్రీకామాక్షిదేవి సమేత భీమేశ్వరస్వామి



**సంగం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** సంగం మండలం చెర్లో వంగల్లు గ్రామంలో శ్రీకామాక్షి దేవి సమేత భీమేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారికి అమ్మవారికి హంస వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని వివిధ పరిమళ పుష్పపాలతో అలంకరించారు. గ్రామోత్స వంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## ప్రకృతి సేవా ఫౌండేషన్‌చే ఉచిత వైద్య శిబిరం



**ముత్తుకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ప్రకృతి ప్రకృతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మామిడిపూడి గ్రామంలో ఆదివారం న్యాచురోపతి ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి సేవా ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ వెంకట గిరీష్ కుమార్ గ్రంథి మాట్లాడుతూ ప్రకృతి అనేక సహజ వనరులను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మనిషి తన శరీరానికి అవసరమైనటువంటి, ప్రకృతి ఇచ్చినటువంటి ఆహారాన్ని తీసుకోకుండా అందుకు విరుద్ధంగా అయినటువంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి పరంగా సహజ సిద్ధంగా దొరికే ఆకులు, పండ్లు, వేర్లు వంటివి ఉపయోగించి మనిషి తాను పాడు చేసుకున్న ఆరోగ్యాన్ని తిరిగి పై వాటి ద్వారా తయారుచేసిన ఔషధాల ద్వారా ఎలాంటి ఆపరేషన్ లేకుండా, అలాగే సైడ్ ఎఫెక్ట్ లేకుండా వచ్చిన జబ్బులను నయం చేసుకోవచ్చు అని ఆయన సూచించారు. అలాగే ప్రకృతి సేవా ఫౌండేషన్ సేవలను ప్రతి గ్రామంలో చేయడం జరుగుతుందని, అలాగే రాష్ట్రంలోని ప్రతి గడపకు తమ ఫౌండేషన్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు .ఈ ఉచిత న్యాచురోపతి, ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలను ఉచితంగా చేసి మందులను 50 శాతం డిస్కౌంట్‌తో రోగులకు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 50 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 50 డిస్కౌంట్‌తో మందులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు అహ్మద్ బాషా, షూకూర్, మీరాముద్దీన్, రహీం, తుంగ ఏడుకొండలు, బూదురు సునీత తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి శివాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**పొదలకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలోని చోళులు కాలం నాటి పురాతన శివాలయంలో 25వ తేది నుంచి వచ్చేనెల 2వ తేది వరకు శ్రీ కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి.బి.ఎస్వీ ప్రసాద్ రావు, ఈఓ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శివాలయంలో ప్రసాద్ స్వామి మాట్లాడుతూ 25వ తేదీ మంగళవారం సాయంత్రం అంకురారోహణ, రాత్రి ధ్వజారోహణ రావణ సేవ కార్యక్రమాలు ఉంటాయని, వీటికి ఉభయ కర్తలుగా కోదూరు శ్రీనివాసులు, దేవాంగ సంఘం వారు వ్యవహరిస్తారు. 26వ తేది బుధవారం రాత్రి మహాశివరాత్రి పురస్కరించుకొని లింగోద్భవ కాలంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, నందిసేవ ఉంటుందని, ఉభయకర్త రైతు సంఘం వారు వ్యవహరిస్తారు. 27 వ తేది గురువారం గిన్నె బిక్ష కార్యక్రమానికి సిసిఆర్ ప్రసాద్ ఏ కృష్ణమూర్తి ఎం రాజశేఖర్ ప్రసాద్ రావు వ్యవహరిస్తారు. 28వ తేదీన ఉదయం కళ్యాణం, పొదలకూరు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతుంది. అనంతరం గజ వాహనం పై ఊరేగింపు ఉంటుంది. మార్చి 1వ తేదీ అలకల తోపు, చిట్టేపల్లి గ్రామస్థులు, 2వ తేది ఉదయం ధ్వజావరోహణ రాత్రి ఏకాంత సేవ జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పడవల సుబ్రహ్మణ్యం, రవికుమార్ , తరుగు వెంకటేశ్వర్లు, శీను, నాగరాజన్, తరుగు ప్రభాకర్ లక్ష్మీనారాయణ వ్యవహరిస్తారు..మహా శివరాత్రి రోజున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తుల కొంగుబంగారంగా విరాజుల్లుతున్న శ్రీ విఘ్నేశ్వర, శివాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలకు విశేష ప్రాధాన్యం ఉన్నదని పొదలకూరు మండలం నుంచే కాకా చుట్టుపక్కల మండలాల నుంచి ఇతర జిల్లాలనుంచి కూడా భక్తులు స్వామివారిని దర్శించుకుంటారన్నారు. అలాగే ధ్వజారోహణ, ధ్వజావరోహణ సమయాల్లో సంతానం లేని వారికి కొడి ముద్దలు పంచుతారని, అవి తిన్నవారికి సంతాన ప్రాప్తి కలుగుతుందన్నారు. పై కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## నూనె గింజల ఉత్పత్తి పై రైతులకు అవగాహన



**విడవలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండలం రామతీర్థం గ్రామంలో జాతీయ మిషన్ నూనె గింజల ఉత్పత్తి పెంపుదల భాగంగా వ్యవసాయ శాఖ రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచలకులు సి.మారుతీదేవి మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తిలో వేరుశనగ విత్తన ఎంపిక విత్తన శుద్ధి గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ.ప్రసన్న రాజేష్, డాక్టర్ ఎం.సి.ఓబయ్య మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, పూతదశలో తగినంత జిప్సం వాడకం, సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని యు. గీతా కుమారి, వివిఎం సాయి, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

– క్రీడాకారుల కోంస నూతన గ్రౌండ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా



**కందుకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలో క్రికెట్ క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలో ఆదివారం ఉదయం కందుకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులు మస్తాన్, చిరంజీవి, రియాజ్, నాగరాజు, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి విచ్చేసిన కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమి సమానంగా తీసుకోవాలని పేర్కొన్నారు. క్రీడా కార్యక్రమాల నిర్వహనకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.1,00,000, రెండో బహుమతి రూ.50వేలు విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, గొంది నర్సింగరావు, షేక్ సలాం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేలపై పడుకున్న...పైకి లేపండి విద్యుత్ సార్లు....?



**విడవలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలం పార్లపల్లి పంచాయతీ చవటపాలెం గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా నేలపై ఉండడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నిత్యం ప్రజలు, పాడె పశువులు రోడ్డు వైపు వెళుతుంటాయి. కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ తీగలు నేలపైనే పడుకొని దర్శనమిస్తున్నాయి. ఈ గ్రామం వైపు విద్యుత్ అధికారులు కన్నెత్తి కూడా చూడారిని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత నిర్లక్ష్య వైఖరి చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే.

## శ్రీసాయి హైస్కూల్లో ఫేర్వెల్ డే

– శ్రీ సాయి హైస్కూల్లో వీడ్కోలు హంగామా – విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి
– ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**ఉలవపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** శ్రీ సాయి హైస్కూల్లో కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల(ఫేర్వెల్ పార్టీ) వీడ్కోలు సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ శివ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుల కేశవరపు జాలిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ వ్యక్తిగత శ్రద్ధతో చదివి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. అలాగే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఎంఈఓ శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్ష సమయంలో పోషకరమైన ఆహారాన్ని భుజిస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.




కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నారు. కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ మాట్లాడుతూ 2018లో ప్రారంభమైన 10వ తరగతి మొదటి బ్యాచ్ నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత అత్యధిక ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యాసంస్థ శ్రీ సాయి హైస్కూల్ అన్నారు. విద్యార్థుల నుంచి మంచి లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లుగా ఎదిగి సమాజానికి దేశానికి సేవ చేసే భావి భారత పౌరులుగా వెలుగొందాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు అనేక పాటలపై నృత్యాలు చేశారు.

## అల్లూరులో శివరాత్రి వేడుకలు



**అల్లూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** అల్లూరు లోని బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఆదివారం నుండి మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు వజ్ర లింగ దర్శనం నవదుర్గల అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది విద్యాలయంలో జ్ఞానం చేయటం వల్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తి మనశ్శాంతి చేకూరుతాయని అనారోగ్యం దుఃఖము అశాంతి నుంచి ముక్తులు కావాలనుకుంటే వ్యసనాల నుంచి బయట పడాలంటే ఆత్మవిశ్వాసం ధైర్యం పెంచుకోవాలనుకుంటే బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం జ్ఞాన మందిరంలో ప్రతిరోజు జ్ఞానం చేయటం వల్ల లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు మహాశివరాత్రి సందర్భంగా మహాశివుడు ప్రత్యేక అలంకరణలో నవదుర్గల అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి

## శిద్దనకొండూరు కొండపై బయటపడిన శిలాశాసనం



**కలిగిరి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త;** కలిగిరి మండలం శిద్దనకొండూరు కొండపై 13వ శతాబ్దపు శిలాశాసనం బయట పడింది. వివవరాల్లోకి వెళ్తే శిద్దనకొండూరు కొండపై శ్రీ శిద్దేశ్వర స్వామి ఆలయం ఉంది. ఆ ఆలయానికి గ్రామస్తులు వెళ్తుంటారు. ఈక్రమంలో గ్రామానికి చెందినపాలిశెట్టి లక్ష్మీకాంతారావు అనేవ్యక్తికి ఆలయ పరిసరాల్లో శిలాశాసనాన్ని కనుగొనడం జరిగింది. ఈవిషయం కలిగిరి మండల బిజెపి నాయకునికి చేరవేయడంతోఆయన సహకారంతో చెన్నైకి చెందిన బారతీయ పురావస్తుశాఖ చెన్నై శాసన విభాగపతి డాక్టర్ ఎం .ఏసుబాబు, చిత్రకారులు రసూల్‌బాబు ఆదివారం శిద్దనకొండూరు చేరుకున్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామానికి 2కిలోమీటర్ల దూరంలో ఉన్న శిలాశాసనాన్ని గుర్తించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిలాశాసనం 13వ శతాబ్దంలో రాయబడిందన్నారు.తెలుగు చోళరాజైన మనుమశిద్ది మహారాజుకుమారుడు శ్రీమనుమ గాండగోపాలుని కాలంలో శిద్దనకొండూరు ను పాలించే నూంకినాయకుడి కుమారుడు శిద్దప్ప క్రీస్తువకం 1290వికృతనామ సంవత్సరం దశమి సోమవారం జారీ చేశారని వివరించారు.శిద్దనకొండూరు గ్రామం వెయ్యి సంవత్సరముల క్రితమే ఉన్నట్లు వాస్త్రం చెబుతుందన్నారు.ఈ కార్యమ్రంలో దేవస్తాన చైర్మన్ రూపిశెట్టి రామబద్రరావు,జాతీయ అత్యుత్తమ ఉపాద్యాయ పురస్కారగ్రహీత నందనవనం ప్రబాకర్‌రావు,పాలిశెట్టిలక్ష్మీకాంతారావు,అంబటి శివశకర్,మురుగమ్మశ్రీకాంత్,గనిశెట్టిమాదవ, నేతి బాను, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు



**బుచ్చి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృష్ణానగర్‌లో కొలువైవున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో నవమి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం స్వామి వారి ద్వజారోహణం,తిర్చిసేవ వైభవంగా జరిగాయి.గ్రామోత్స వంలో ప్రత్యేకంగా కోలటం,స్వామి వారి భక్తి గీతాలాపన,ఏనుగు బొమ్మ ఉరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్స వాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు ద్వజపఠం ఎగురవేశారు.ద్వజారోహణం అనంతరం భక్తులకు కొడిముద్దలు అందజేశారు.ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ భావనా బుషి భద్రావతి అమ్మవార్ల దేవస్ధానం కమీటి వారు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.



## రేషన్ బియ్యం అమ్ముకొని టిడిపి సబ్యత్వాలా? సిగ్గుసిగ్గు ముక్త కంఠంతో కడించిన టిడిపి నాయకులు

**కలిగిరి,పిబ్రవరి23, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఒక మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని వాటిని చెడకొట్టడానికి ప్రయత్నించేవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలిగిరి మండల టిడిపి నాయకులు తెలిపారు. అదేవిధంగా రేషన్ బియ్యం అమ్ముకొని టిడిపి సబ్యత్వాలు చేసుకునే పరిస్తితిలో నాయకులుకానీ, కార్యకర్తలుకానీ లేరని టిడిపి నాయకులుముక్త కంఠంతో కండించారు. ఈసందర్బంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ గెలిసిన 8నెలల్లో ప్రజలకు దగ్గరైన సంగతి ఎవరి నడిగినా చెబుతారన్నారు. కాకర్ల గెలవకముందే 50కోట్లరూపాయయలుతమ సొంతనిదులు కర్చు పెట్టి ప్రజలకు సేవచేశారని, యన్టీఆర్ వైద్య రథంద్వారా ఉచిత వైద్యశేవలు, ఆకలిగొన్నవారికి కాకర్ల ట్రష్టుద్వారా పట్టెడన్నంపెట్టి ఆకలితీర్చిన నాయకుడు కాకర్ల అన్నారు.ఎవరూ చేయని విదంగా ఈనియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు యంఎల్ఏ కష్టపడుతుంటే కొందరు పనికట్టుకొని తమ నాయకునిపై కట్టుకథలుఅల్లు తున్నారన్నారు. అగ్రిగోల్డ్ బూముల్లో టిడిపి నాయకులు, జామాయిల్ కొట్టారని, లారీలకు ఎత్తారని, రేషన్ బియ్యం అమ్ముకుం టున్నారని, టిడిపి రేషన్ బియ్యం అమ్మిన డబ్బుల తోసబ్యత్వాల చేర్పిం చుకుంటున్నారని నిరాదారమైనవార్తలు కొన్ని పత్రికలు, కొన్ని చానల్సు ప్రచురించడం దుర్మార్గమన్నారు. నిరాదారమైన వార్తలు ప్రచారం చేస్తున్న ఓచానల్‌పై చర్యలు తీసుకోవాలంటూ కలిగిరి పోలీస్టేషన్‌కి వెళ్లి యస్ఐకి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. నిజాలు రాయాలని, ప్రచారంచేయాలేతప్ప



నిరాదారమైన వార్తలు రాసి పార్టీకి అంటకడతామంటే తెలుగుదేశంపార్టీ ఒప్పుకునే పనేలేదన్నారు.నిజాలుంటే బయట పెట్టాలన్నారు. నియోజకవర్గంలో టిడిపి కుటుంభం ఒక్కటిగా ఉందని ఎక్కడా పార్టీలో బేదాబిప్రాయాలు లేవని కొందరు పనికట్టుకొని చెప్పే అబద్దాలు కార్యకర్తలు నమ్మరన్నారు. నియోజకవర్గ అబివృద్ధికోసం పాటుపడుతున్న యంఎల్ఏపై అవాకులు చవాకులు మాట్లాడితే ఎవరినైనా ఉపేక్షించమన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీమండల కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని రామారావు, చీమల తాతయ్య, బాసిం నరిశింహులు,వెంగపనాయుడు, గన్నమనేని శ్రీనివాసులు నాయుడు,యల్ ఐసి ప్రసాద్, కొండప నాయుడు, సుబ్బారావు,నిశ్శంకర సురేష్ పాల్గొన్నారు.



## పాఠశాలకు కుర్చీలు బహుకరించిన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల

**కావలిరూరల్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు మున్సిపల్ ఉన్నతపాఠశాలలో కూర్చోవడానికి కుర్చీలు కొరతగా ఉన్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ కోరికమేరకు కావలి పట్టణంలోని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల యాజమాన్యం ఆదివారం 5వేల రూపాయల విలువకలిగిన 7 కుర్చీలను పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడారు. పాఠశాలకు కుర్చీలు కొరతగా ఉన్నందున తెలిపిన వెంటనే స్పందించి కుర్చీలు బహుకరించిన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్‌కుమార్, కళాశాల బాధ్యులు ఎన్.రూపేష్, పాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ వి.కల్లయ్య, 18 టిడిపి ఇన్‌చార్జి శానం హరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్, జ్యోతి దంపతుల కుమారుడు గోకుల్ రిష్వంత్ వివాహవేడుకలు ఆదివారం నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్‌నందు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## పలు వివాహవేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త** వవ్వేటి సుబ్బయ్య, రజని దంపతుల కుమార్తె శిరీష వివాహవేడుకలు కావలి పట్టణంలోని బృందావనం కళ్యాణమండపంనందు ఆదివారం అంగరంగవైభవంగా జరిగాయి. ఈ వివాహవేడుకలకు కావలి నియోజకవర్గం శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

**కావలిరూరల్ మండలం చెంచుగానిపాలెంలో...** కావలిరూరల్ మండలం చెంచుగానిపాలెం గ్రామానికి చెందిన జ్యోతి మస్తానయ్య, సుజాత దంపతుల కుమార్తె దీపిక వివాహం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం చెంచుగానిపాలెం గ్రామానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

**-కావలి బృందావనం కళ్యాణమండపంలో...**కావలి మండలం ఆర్యవైశ్యసంఘం సభ్యులు చెన్నా కొండలరావు, మాధవి దంపతుల కుమార్తె వివాహవేడుకలు ఆదివారం కావలి పట్టణంలోని బృందావనం కళ్యాణమండపంనందు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**కావలిరూరల్, ఫిబ్రవరి23 ప్రభాతవార్త** సమాజంలో విరివిగా మొక్కలునాటి పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడారు. రోజురోజుకు సమాజంలో వాయుకాలుష్యం, ధ్వనికాలుష్యం, జలకాలుష్యం పెరిగి ప్రతి ఒక్కరికి ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసమాజం అడవులను కాపాడుకుని విరివిగా మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలియచేశారు. పట్టణ ప్రాంతం కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిందని ఎవరి వీధుల్లోకూడా మొక్కలు నాటడంలేదని తద్వారా కార్బన్‌డైఆక్సైడ్ పెరిగి ఆరోగ్యం క్షీణిస్తుందని తెలియచేశారు. స్వచ్ఛమైన గాలిపీల్చుకుని ఆరోగ్యంగా జీవించడం కొరకు ప్రతిఒక్కరూ ప్లాస్టిక్‌కవర్లను నియంత్రించి ప్లాస్టిక్ వినియోగం నివారించి గుడ్డసంచులను ఉపయోగించాలని తెలియచేశారు. శుభకార్యాలకు విస్తరులను వాడి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషి చేస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని, వ్యాధులకు దూరంగా జీవించవచ్చునని తెలిపారు. పౌరసంఘాలు, అధికారులు నిరంతరం ప్రజల్లో అవగాహన పెంచి పర్యావరణ పరిరక్షణకు మనందరం కృషిచేసి పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని పటిష్ఠంగా అమలుచేయాలని తెలియచేశారు.

## విద్యార్థులకు ప్రతిభ పరీక్ష



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ఇందుకూరుపేట గ్రామంలో గల గవర్నమెంట్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్షకు మండలంలో ఉన్న పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు విచ్చేశారు. యూనియన్ అందరు కలిసి వీరేంద్ర నాయుడుని గౌరవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైపాడు టీడీపీ నాయకులు లెనిన్, యూత్ లీడర్ దొడ్ల మల్లిఖార్జున, సూరి, సుధీర్, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కోనలో శ్రీవారి అన్న ప్రసాదానికి రూ.2,00,010విరాళం




**రాపూరు, ఫిబ్రవరి23ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి ఆదివారం రూ. 2,00,010 విరాళాలు భక్తులు అందజేశారు. తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణానికి చెందిన కీ:శే సిద్దంశెట్టి నరసింహులు జ్ఞాపకార్థం వారి కుమార్తె జననీ,కుమారుడురామచరణ్‌లు స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి రూ.1,00,001 విరాళాన్ని నగదు రూపంలో ఆలయం వద్ద అందజేశారు. కడప జిల్లా,చిట్వేలి మండలం, దాచేపల్లి గ్రామానికి చెందిన పందేటి మోక్షిత,వేదాన్స్ వర్మలు రూ.1,00,009 మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా విరాళంగా అందించినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి విరాళం అందించిన స్వామి వారి భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



మనుబోలు ఫిబ్రవరి 23 ప్రభాతవార్తమనుబోలు హైవేలో గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.పోలీసులు కథనం మేరకు ఆదివారం తెల్లవారు జామున మనుబోలు కోదండరామపురం సర్కిల్ వద్ద చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తిని చెన్నైవైపు వెళ్ళు వాహనం ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి వివరాలు తెలియాల్సి వుంది. సమాచారం అందుకున్న మనుబోలు ఎస్ఐ శివ రాకేష్ హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



**ఉలవపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థులు పాఠశాలలో వారికి ఇచ్చిన హోంవర్కులో భాగంగా గ్రంధాలయంలో నచ్చిన జాతీయ నాయకుల జీవిత చరిత్ర గురించి చదివి వ్రాయడం జరిగింది. గ్రంధాలయానికి విద్యార్థులు తప్పనిసరిగా వెళ్లి నీతి కథలు కానీ జాతీయ నాయకుల జీవిత చరిత్రలు కాని ఏదో ఒక అంశంపై వ్యాసం వ్రాసి అక్కడ గ్రంధపాలకునితో ఆఫీసు స్టాంపు వేయించుకుని రావాలని విద్యార్థులకు చెప్పి ప్రతి ఆదివారం విద్యార్థులను గ్రంధాలయానికి పంపిస్తున్న శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బాపూజీకి గ్రంధపాలకుడు డి.కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## నిరసన తెలిపిన కరేడు గ్రామస్తులు, రైతులు



**ఉలవపాడు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** కరేడు బస్టాండ్ వద్ద గ్రామస్తులు, రైతులు మానవహారం ఏర్పాటు చేసి నిరసనతెలియజేశారు. కరేడు బస్టాండ్ వద్ద గల లక్ష్మీపతి దేవస్థానం దగ్గర గ్రామ ప్రజలు పాల్గొని ప్రభుత్వం వారు చాప కింద నీరులాగా రైతుల భూములను భారత పెట్రోలియం వారికి, సోలార్ కంపెనీల వారికి కట్టబెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్న సందర్భంగా రైతు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భారత్ పెట్రోలియం వారు గతంలో మచిలీపట్నం దగ్గర ఫ్యాక్టరీ నిర్మాణానికి ఏర్పాట్లు కొరకు ప్రయత్నం చేయగా అక్కడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఉలవపాడు మండలంలోని సముద్ర తీర ప్రాంతం గ్రామాలను ఎంచుకుని మార్కింగ్‌లు వేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేయటం సరైంది కాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పష్టమైన ప్రకటనలు లేకుండా రైతుల భూములలో, గ్రామంలో మార్కింగ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. రైతులు భూములతో పాటు గ్రామాలు ఖాళీ చేయవలసి వస్తుందని భయాందోళనకు గురి చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వారు భూములు తీసుకొని పెద్ద పెద్ద చంపినీనికి అప్పగించి మా గొర్రెలు బర్రెలు మేకలు ఏ విధంగా జీవిస్తాయని ప్రశ్నించారు. కొంత మంది రాజకీయ నాయకులు గతంలో తమ స్వలాభం కోసం ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలు ఉందని, ప్టా భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయని ఫారెస్టు భూములు ఎన్ని ఎకరానలు ఉన్నాయని ప్రభుత్వానికి నివేదికను గతంలోనే ఇచ్చి ఉండటం, ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా కరేడు గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ప్రయత్నం చేసినా తీవ్రంగా ప్రతిఘటిస్తామని అన్నారు. ప్రజల భూములు, గ్రామాలు ఖాళీ చేయవలసి వస్తుందని భయపడే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే ప్రజల తిరుగుబాటు ముందు ప్రభుత్వాలు నిలబడలేదని అన్నారు. ప్రజల పక్షాన ఏ రాజకీయ పార్టీ వచ్చి మద్దతు ఇచ్చిన స్వాగతిస్తామని మా సమస్యలపై ప్రధానమంత్రి వరకు తీసుకెళ్లే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహారించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చిట్టా సుబ్బారావు 4రెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లి పెద్ద కోటయ్య, మాజీ సర్పంచ్ కసుకుర్తి సుబ్బారావు, ఎనకల్ బ్రహ్మారెడ్డి, సవరం పెద్ద వెంకటరావు, భుజంగరావు, కొమరగిరి శ్రీను, చిలకమాల కొండయ్య, పోటు కోటయ్య, కరేటి కోటేశ్వరరావు, భూమిరెడ్డి రామిరెడ్డి, ఇంతం వెంకటరెడ్డి, వాక రాజశేఖరెడ్డి, కంజుల జయరామిరెడ్డి, ఆదిమూలం వెంకటేశ్వర్లు, గుంపర్లపాటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయంగా ముస్లిం సోదరుల ఇస్తిమా శాంతిసభలు



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముస్లిం సోదరులు ఆప్యాయంగా పలకరింపుల శాంతి సభలో అత్యంత వైభవంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహాయ సహకారంతో జరుగుతున్నట్లు ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. మండలం చంద్రశేఖరపురం గ్రామంలో తబ్లిగ్ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమా వేడుకలు ముస్లిం పెద్దలు చెప్పే కురాన్ వీక్షిస్తూ సంతోషంగా జరుపుకుంటున్నారు. ఇస్తిమా ప్రాంగణంలో నలుమూలల జిల్లాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు, వివిధ శాఖ అధికారులు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా శాంతి సభకు హాజరయ్యే ముస్లిం సోదరులకు ఎలాంటి అవంచక సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలతో పాటు, సదుపాయాలు అందిస్తున్నారు.

## ఒకటి కొంటే ఒకటి ఫ్రీ శివరాత్రికి ఆఫర్



కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మండలంలోని నాయుడుపాలెం గ్రామ పంచాయతీలో త్వరలో ప్రజల ముందుకు వచ్చే మహాశివరాత్రి పండుగలో బంపర్ ఆఫర్‌గా ఒకటి కొంటే మరొకటి ఆఫర్‌గా ఒకే చోట రెండు చేతి బోర్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు మోటార్ల ద్వారా తాగునీరు సరఫరా కొంతవరకు మాత్రమే పరిమితం విద్యుత్ సరఫరా లేకపోతే త్రాగునీరుకి ప్రజలకు కష్టాలే కాబట్టి, అధికారులు, పరిపాలికులు చేతి బోర్లను ప్రజల త్రాగునీటి కష్టాలు తీర్చడం కోసం ఏర్పంచారు. మరి ఒక చేతి బోరు మరమ్మతులకు గురై ఉండగా మరో బోరును ఏర్పాటు చేయడం గమనార్హం, రెండోసారి ఏర్పాటు చేసిన బోరు కాస్త నిరుపయోగంగా మిగిలిపోయింది. వివరణ పంచాయతీ కార్యదర్శి జి. అనూషని త్రాగునీరు చేతి బోరుసమస్యపై వివరణ కోరగా ప్రజల నుండి సమాచారం రాలేదు, పరిశీలన చేసి మరమ్మతులు చేయిస్తాం.

## దాసరి సుహాసిని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక నగదు




**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులు మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో మండల ఫస్ట్ వచ్చిన విద్యార్థి కానీ విద్యార్థినికి గాని రూ.25వేలు ప్రోత్సాహక బహుమతిగా దాసరి సుహాసిని చారిటబుల్ ట్రస్టు ఇందుకూరుపేట నుండి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి చేతుల మీదుగా అందించడం జరుగును.

## ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు





**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త :** కోవూరు మండలం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీపీఎస్‌సీ గ్రూప్ -2 మెయిన్ పరీక్షలు యథావిధిగా ఆదివారం ప్రశాంతంగా కొనసాగాయి. కొన్ని రోజులుగా ఈ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ ఏపీపీఎస్‌సీ సెక్రటరీకి ప్రభుత్వం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో పరీక్షలు యథావిధిగా నిర్వహించాలని సింగిల్ జడ్జ్ ధర్మాసనం కూడా మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం ఈ పరీక్షకు వెయ్యి మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా..895మంది హాజరయ్యి.. 105 మంది పరీక్షకు గైర్హాజరు అయ్యార. ఈ గ్రూప్-2 మెయిన్ పరీక్షకు సీఐ వి. సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై రంగనాథ్ గౌడ్, సిబ్బంది పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా హాల్‌లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా పోలీసులు నిశిత పరిశీలన చేపట్టి పరీక్ష కేంద్రంలోకి అనుమతింపజేశారు.

## పదిపై ప్రత్యేక దృష్టి



**ఇనమడుగు(కోవూరు)ఫిబ్రవరి 23ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షలపై నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ప్రత్యేక దృష్టి సారించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధారాణి తెలిపారు. ఈ మేరకు ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం తమ పాఠశాల నుంచి రానున్న పదవ తరగతి పరీక్షలకు 51 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. ప్రస్తుతానికి 49 మంది మాత్రమే హాజరవుతున్నారని, ఇద్దరు విద్యార్థులు కంటిన్యూగా గైర్హాజరు అవుతున్నారన్నారు. ఇప్పటికే పది విద్యార్థులను ఏ,బీ,సీ,డీ గ్రేడ్‌లుగా విభజించి సీ, డీ గ్రూపులో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ సాయంత్రం నాలుగు మంగల నుంచి ఐదు గంటల వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకుగానూ తమ ఉపాధ్యాయులు, తాము ప్రత్యేకంగా నిధులు సమకూర్చుకుని ప్రతి రోజూ సాయంత్రం వేళ విద్యార్థులకు ఏదొక రకమైన పౌష్టికాహారాన్ని అందిస్తూనే ఉన్నామన్నారు. తమ సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా మంచి ఫలితాలు సాధనే ధ్యేయంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారన్నారు.

## బర్డ్ ఫ్లూ దెబ్బతో.. చికెన్ దుకాణాలు వెలవెల





**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఉభయగోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి ఆ ప్రాంతంలో చికెన్ వ్యాపారం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి ఎక్కడ మన జిల్లాలో సోకుతుందో అనే ఉద్దేశంతో ప్రజలు ఆశించిన మేర దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఫలితంగా ఆదివారం సైతం చికెన్ దుకాణాలు వెలవెల బోయే పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం కూడా కోవూరు మండలంలోని గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి నెల రోజులు కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలు పూర్తిగా సంబంధిత పశు సంవర్ధక శాక ఆపివేయడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోకిన ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి ఎక్కడ ఈ జిల్లా వైపు వస్తుందో అనే అనుమానంతో ఇప్పటికే సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులు జిల్లాలో ప్రధానంగా ఉన్న కోళ్ల ఫారంలను నిశిత పరిశీలన చేపట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గత నెలలో 250 రూపాయలు పలికిన కిలో చికెన్ ధర ఈ బర్డ్ ఫ్లూ కారణంగా కిలో 150కు చేరుకుంది. చికెన్ ధర తగ్గినా అమ్మకాలు మాత్రం ఆశించిన మేర లేవని చికెన్ వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్య నేర్చుకున్న పాఠశాలను మర్చిపోలేం : పూర్వ విద్యార్థులు



**విడవలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న జిల్లా ఉన్నత పాఠశాలలో 1972 - 73 సంవత్సరంలో విద్యా అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి పలు శాఖల్లో, వ్యాపారాల్లో ఒక స్థాయికి ఎదగడం జరిగిందని విద్య నేర్పిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అప్పటిలో చదువులు చదువుకునే సమయంలో మౌలిక సదుపాయాలు తక్కువగా ఉండేవి. చదివిన పాఠశాల అభివృద్ధి చెందాలని విద్యార్థిని విద్యార్థులు మంచి చదువులతో పాటు ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు అవసరమయ్యే సదుపాయాలను కల్పించడం కోసం పూర్వ విద్యార్థులు కలిసికట్టుగా ముందుకు వచ్చామన్నారు. గత సంవత్సరంలో 53 బెంచీలు అందించాం ఇప్పుడు 25 బెంచీలు పాఠశాలకు ఇవ్వడం, సోమవరపు జనార్దన్ రెడ్డి, దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి, మహంకాళి ప్రభాకర్, ఉప్పలమర్తి కృపాకర్ రెడ్డి, కాకు సుబ్రహ్మణ్యం సహకారంతో 90 వేలు ఖర్చుతో పిల్లలు భోజనశాలకు పునరుద్ధరించి, కంప్యూటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త పొడిచెత్తపై అవగాహన కల్పించిన : ఆత్మకూరు డిపిఒ



**సంగం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ఆత్మకూరు డివిజనల్ పంచాయితీ అధికారి షేక్.నయిం తాజ్ హసన్ రెండవరోజు ఇంటింటికి వెళ్ళి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు తడిచెత్త పొడిచెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తడిచెత్త,పొడి చెత్తను వేరువేరుగా వేయాలని ఆయన సూచించారు. పరిసరాలతోపాటు,ఇంట్లో కూడా శుభ్రవంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. తడిచెత్త,పొడి చెత్తను ఎక్కడ బడితే అక్కడ పడ వేయకుండా పంచాయితీ వాహనంలో వేయాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో సిద్దార్ద కాలేజి విద్యార్దులు సరస్వతీ పూజ



**బుచ్చి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని సిద్దార్దా బాలికల కాలేజిలో ఆదివారం అత్యంత భక్తి శ్రద్దల నడుమ సరస్వతీ పూజ నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్దులు మార్చిలో పరిక్షలకు హాజరై తరువాత కాలేజి విడిచివెళ్ళి పోతున్న సందర్బంగా విద్యార్దులందరు అద్యాపకులతో కలిసి ప్రత్యేకంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం విద్యార్దులను ఆశీర్వదించారు. విద్యార్దులందరు ఒకరికి ఒకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

## చప్పర ఉత్సవంలో ఉదయ కాళేశ్వర స్వామి



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండలంలోని గండవరం క్షేత్రంలో వెలసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామికి బ్రహ్మోత్సవాల సందర్బంగా ఆదివారం ఉదయం అర్చకులచే ధ్వజారోహణ నిర్వహి ంచినట్లు ఆలయ నిర్వహణ అధికారి బండి శాంత య్య తెలిపారు. ఈ సందర్బంగా స్వామి అమ్మవార్లను ఉదయం చప్పర , రాత్రి శేష వాహనం ఉత్సవాలు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. గ్రామంలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉదయకర్తలుగా కొత్త వంగల్లు, నార్త్ రాజుపాలెం గ్రామాలకు చెందిన పసుపులేటి నాగభూషణం, ఉప్పుఅంకయ్య కుటుంబ సభ్యులు పోతిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి వ్యవహరించారు.

## పరిశుభ్రత, పరిపాలన అంటే ఇదేనా..?



**విడవలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని పార్లపల్లి పంచాయతీ చౌటపాలెం గ్రామంలో పారిశుద్ధం, పరిశుభ్రత మాటలకే పరిమితమైందని గ్రామస్తులు విమర్శి స్తున్నారు. పంచాయతీ అధికారులు, పరిపాలకులు తమ గ్రామాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. సైడ్ కాలువల్లో చెత్తాచెదారం పేరుకు పోయి మురికినీరు తయారై దుర్వాసన వెదజల్లుతూ ఏర్పడ్డాయి. ఒకపక్క కంప చెట్లు మరోవైపు మురికి నీరు ఉండడం వలన విషపు రుగులు, దోమలు విపరీతంగా ఉత్పత్తియి ప్రజలను రోగాల బారిన పడేస్తున్నాయి.ఇప్పటికే విషపూరితమైన వైరల్ జ్వరాలు వేల సంఖ్యలో పుట్టుకొస్తున్నాయి, పంచా యతీ అధికారులు, పరిపాలకులు చవటపాలెం గ్రామాని పారిశుధ్యం, పరిశుభ్రత చేయడం మర్చిపోయారు.ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సిఎం చంద్రబాబునాయుడును కలిసిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** తెలుగు దేశంపార్టి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచం ద్రయాదవ్, జ్యోతి దంపతుల కుమారుడు గోకుల్ రిష్వంత్ వివాహం ఆదివారం నెల్లూరు విపిఆర్ కన్వెషన్‌నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహవేడుకలకు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు విచ్చేసిన సందర్బంగా కావలి నియో జకవర్గ శాస నసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మర్యా దపూర్వకంగా కలిసి ఆయనకు పూలబొకెను అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులతోకలిసి వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## శ్రీ చాముండీశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూలంగి సేవ



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని గంగపట్నం గ్రామంలో వెలసియున్న శ్రీ చాముండీశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం సందర్బంగా పూలంగి సేవ, అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. పూలంగి సేవ ఉభయ కర్తలుగా ఇందుకూరుపేట వాస్తవ్యులు యనమల శేషగిరి రావు, వెంకటలక్ష్మీ, అన్నప్రసాదం దాతలుగా అమ్మ హేచరీస్ గంగపట్నం వారు నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని సంద ర్శించుకుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం 11గంటలకు 10 తాత్కాలిక లైసెన్స్ హక్కులకు బహిరంగ వేలం జరుగుతుందని తెలియజేశారు.

## పనిచేయని వాటర్ ప్యూరిఫైర్ మిషన్.. అవస్థల్లో రోగులు, బాలికలు



**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త :** గతంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన హరి నారా యణన్ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా లక్షలాది రూపాయలు వ్యయం చేసి కోవూరు మండ లంలోని బీసీ బాలికల వసతి గృహానికి , కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెండు వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌లను గతంలో అందజేశారు. ఇవి ఏర్పాటు చేసిన కొద్ది దినాలపై మరమ్మతులకు గురయ్యాయి. వీరు సంబంధిత కంపెనీకి సమాచారం ఇచ్చినా వారు ఆశించిన మేర స్పందిస్తున్న దాఖలాలు లేవు. ఆస్పత్రి వైద్యులే తమ నిధులతో మరమ్మతులు చేయించినా మరలా అవి మరమ్మతులకు గురయ్యాయి. అదేవిధంగా బీసీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసినవాటర్ ప్యూరిఫైర్ మిషన్ మరమ్మతులకు గురి కావడంతో సంబంధిత సంక్షేమాధికారిణి వేలాది రైపాయలు వ్యయం చేసి మరమ్మతులు చేయించింది. అయినా కూడా అవి పనిచేసిన దాఖలాలు లేవు. ఆస్పత్రిలోని రోగులకు, వసతి గృహంలోని బాలికలకు సురక్షిత నీరు ఇవ్వాలని ఉద్దేశంతో వారికి ఈ ప్యూరిఫైర్ మిషన్ ద్వారా నీరు ఇవ్వాలని ఉద్దేశంతో అప్పటి జిల్లా కలెక్టర్ సీఎస్ఆర్ నిధుల కింద వీటిని సమకూర్చారు. ప్రస్తుతం ఈ రెండు మిషన్లు పనిచేస్తున్న దాఖలాలు లేవు. దీంతో బీసీ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు శుద్ధి చేసిన నీరు అందిస్తామన్న సంబంధిత అధికారులు, పాలకుల మాటలు ఆచరణలో విఫలమవుతున్నాయి. ఫలితంగా బోరు నుంచి వచ్చే నీరే తాగాల్సిన దుస్థితి ఏర్పడింది. సామాజిక ఆరోగ్య కేంద్రంలో మాత్రం రోజుకు 200 నుంచి 300 రూపాయలు ఖర్చు పెట్టి బయట నుంచి వాటర్ క్యాన్‌లు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఈ రెండు ప్యూరిఫైర్ మిషన్‌లను మరమ్మతులు చేయించి ఆచరణలోకి తెచ్చేలా చొరవ తీసుకోవాలని ఆస్పత్రికి వచ్చే రోగులు, బాలికలు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రాష్ట్ర స్దాయి అబాకస్ పోటీలో మానస విద్యార్దుల ప్రతిభ



**చేజర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లాలోని శ్రీ కాళహస్తిలో ఆదిత్య లెర్నింగ్ టెక్ ఎద్యుకేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్దాయి అబాకస్ పోటీలలో నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలో ఉన్న మానస ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్దులు ప్రతిభ చాటారు. ఈ పోటీలలో నెల్లూరు చిత్తూరు ,తిరుపతి జిల్లాలోని విద్యార్దులు పాల్గోన్నారు. అలాగే స్టార్ జూనియర్ విభాగంలో ప్రధమస్దానం వెంకటగగన్ సాధించారు.జూనియర్ లెవెల్ నందు ద్వితీయ స్దానం కె.హాసిని సీనియర్ లెవెలె నందు తృతయ స్దానం,వి.మోహిత్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.సుధాకర్‌రెడ్డి విద్యార్దులు అత్యుత్తమ ప్రతిభ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## ఎమ్మెల్యే ని కలిసిన టిడిపినేత ఖాజామస్తాన్



**కావలిరూరల్, ఫిబ్రవరి23 ప్రభాత వార్త :** కావలి నియోజకవర్గ శాసనస భ్యులు దగుమా టి వెంకటకృ ష్ణారెడ్డిని ఆయన నివాసంలో కలి గిరి మండలం ఎరుకుల రెడ్డిపాలెం తెలుగు దేశ ంపార్టీ నాయకులు, బిల్డర్ షేక్. ఖాజా మస్తాన్, అల్లుడు అజ య్‌లు ఆదివారం మర్యా దపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్బంగా ఖాజా మస్తాన్ మాట్లాడారు. త్వరలో కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం మారెళ్లపాడు గ్రామంనందు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు, నిర్మాణంలో ఉన్న శ్రీరాములవారి దేవస్థానం ప్రారంభం, తురిమెర్ల గ్రామంనందు మసీదుకు ప్రహరీగోడ నిర్మాణం, కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం గ్రామంనందు కొత్తమసీదు నిర్మాణపనులకు సంబంధించి పలు శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగిందని తెలియచేశారు. కలిగిరి మండలం ఎరుకులరెడ్డిపాళెం గ్రామంనందు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటు, పార్కుఏర్పాటు, ఉచిత వాటర్‌ప్లాంటు నిర్మాణం, గ్రామంలోని రెండు పేదకుటుంబాలవారికి ఇళ్లు నిర్మించేకార్యక్రమం అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యసహాయం, విద్యకు నోచుకోని వికలాంగుల పిల్లలకు చదువుకునే సహాయం, గ్రామంలోని పాఠశాలకు వరండా ఏర్పాటు చేయడం వంటి పలు కార్యక్రమాలకు కూడా ఎమ్మెల్యేను ఆహ్వానించడం జరిగిందని తెలియచేశారు.

## రాష్ట్ర స్దాయి పోటీలో లుంబిని విద్యార్దికి ప్రధమస్దానం



**చేజర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లాలోని శ్రీ కాళహస్తిలో ఆదిత్య లెర్నింగ్ టెక్ ఎద్యుకేషనల్ ప్రైవే టు లిమిటెడ్ వారు ఆదివారం నిర్వ హించిన రాష్ట్రస్దాయి అబాకస్ పోటీలలో సీనియర్ విభాగంలో నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలో ఉన్న లుంబిని విద్యా లయం విద్యార్ది బి .ప్రసూద్‌సాయి ప్రధ మస్దానం సాధించారు. ఈ పోటీలలో నెల్లూరు చిత్తూరు తిరుపతి జిల్లాలోని విద్యార్దులు పాల్గోన్నారు. అలాగే జూనియర్ విభాగంలో తృతీయస్దానం బి.చరణ్ తేజా సాధించారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బి . రమేష్ మాట్లాడుతు లుంబిని పాఠశాల విద్యార్దులు ప్రధమ తృతీయ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ విధిగా ధరించాలి



**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త :** రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాల నివారణకు పూర్తిగా సహకరించాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ద్విచక్ర వాహన చోదకులు ఎక్కువ శాతం మంది హెల్మెట్ లేకనే ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెబుతున్నాయన్నారు. ఇప్పటికే ఈ హెల్మెట్‌లపై కోవూరు సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో యువతకు, ఉద్యోగస్తులకు, సచివాల య మహిళా ఉద్యోగులకు హెల్మెట్ ధారణపై తనతో పాటు కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కూడా సిబ్బందితో కలిసి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిం దన్నా రు. ముఖ్యంగా జాతీయ రహదారిలో ప్రయాణించే ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించి ప్రమా దాలు జరగకుండా వారించుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. దీని వలన అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్, జ్యోతి దంపతుల కుమారుడు గోకుల్ రిష్వంత్ వివాహానికి నెల్లూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల, భూగర్భవనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నెల్లూరులోని ఎమ్మెల్యే దుగమాటి వెంకటకృష్ణారెడ్డి నివాసానికి విచ్చేసిన సంధర్బంగా ఆదివారం కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృ ష్ణారెడ్డి ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరిం చడం జరిగింది. అనంతరం కావలి నియోజకవర్గ అభివృద్ధిలో తనకు సహకరించాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మంత్రిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తిరువీధి ప్రసాద్, టిడిపి నాయకులు ఉప్పాల నారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయం



**నెల్లూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త–విద్య :** జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి, నగర పర్యవేక్షకులు గునుకుల కిషోర్, ఆయన సతీమణి గునుకుల విజయలక్ష్మీ ఆధ్వర్యంలో మెడికవర్,కార్తికేయ డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం నగరంలోని స్దానిక 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్బంగా అజయ్‌కుమార్ మాట్లాడుతు ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందలను తెలిపారు. భవిష్యత్‌లో ఇటువంటి కార ్యక్రమాలను మరిన్ని చేపట్టి ప్రజలకు చేరువకావాలని సూచించారు. నిర్వాహకులు గనుకుల కిషోర్, గునుకుల విజలక్ష్మీలు మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ఈ వెడికల్ క్యాంప్ నిర్వహణలకు తమకు సహకరించిన స్దానిక నాయకులు నరహరి, వెంకటరమణ, మెడికల్ హాస్పిటల్ డాక్టరలకు ధన్యవాదాలు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను , అక్రమాలను ఎదిరించి ప్రజా పోటారాలు చేసి పార్టీని ప్రజలకు చేరువ చేయటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్పూర్తితో కూటమి ప్రభుత్వ ఆశయాలను, తమ అధినేత పవన్‌కళ్యాణ్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెల్లి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు.అనంతరం పేదలకు ఉచితంగా ఈసీజీ, షుగర్, బీపీ, పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, నెల్లూరు రూరల్ పర్యవేక్షకులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు మురళీకృష్ణ, విజయలక్ష్మీ,నాగరత్నం, హైమావతి, రేవతి, గజరాజు శాంతికల, శాంభవి, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, డివిజన్ నాయకులు యాసిన్, వెంకటరమణ, హస్సేన్, వెంకీ, కిషోర్, శ్రీకాంత్, అబీద్, సునీల్, గుర్రం కిషోర్‌బాబు, ఏటూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పురాతన శివలింగానికి ప్రత్యేక పూజలు



**మర్రిపాడు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం అల్లంపాడులో ఇటీవల గ్రామస్తులందరూ కలసి గ్రామానికి చేరువలో ఉన్న వాగు పక్కన స్వయంగా వెలసిన శివలిం గాన్ని ప్రతిష్టించారు. పాత అల్లంపాడులో గ్రామ పెద్దలు తాతిరెడ్డి వీరారెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 26వ తేదీ తెల్లవారు జామున అభిషేకం నిర్వహిస్తామని, అనంతరం నవరం జమేళాలతో గంగమ్మదేవత దగ్గర నుండి గంగాజలం తోఅ భిషేకం చేస్తామన్నారు. అనంతరం స్వామివారి పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తామని,శివరాత్రి పండుగ నాడు రాత్రి 12నుండి 108లీటర్ల పాలతో ప్రత్యేకమైన లింగో ద్భవ అభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహి ంచబడుతుందన్నారు. కావున భక్తులందరూ పూజా కార్య క్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ప్రతి ఒక్కరూ తీర్థప్రసాదాలను స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

## శేషవాహనంపైన శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు



**బుచ్చి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృష్ణనగర్‌లో కొలువైఉన్నటువంటి శ్రీ కళ్యాణ వేంకటే శ్వరస్వామి దేవస్దానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శేషవా హనంపైన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వైకుంఠ వేకనధుని అవతారంలో గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఉభయ కర్తలు గాచెవ్వు సంపూర్ణమ్మ, కుటుం బస భ్యులు ( చెవ్వు పెద శంకరయ్య జ్ఞాప కార్ధం) వ్యవహారించారు. కార్యక్ర మాల ను ఆలయ కమీటి వారు పర్య వేక్షిం చారు.

## నారాయణను కలిసిన టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు



**నెల్లూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త–వైద్యం :** టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఆదివారం మంత్రి నారాయణను మెడికల్ కళాశాల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 28న టైలర్స్‌డే సందర్భంగా నగరంలోని స్థానిక జీపీఆర్ కళ్యాణ మండపంలో జరిగే టైలర్స్‌డే వేడుకలకు హాజరు కావాలని కోరుతూ అసోసియేషన్ నేతలు మంత్రి నారాయణకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ మేరకు టైర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా టైలరింగ్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఓ కమ్యూనిటీ హాల్‌ను కేటాయించాలని మంత్రిని అసోసియేషన్ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్.బాబు, నగర అధ్యక్షుడు ఎస్‌కే గులాం, కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ కరీం, రాము జాకీర్, ఖాదర్ భాషా, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రార్ధనా మందిరం వార్షికోత్సవ వేడుకలు



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** కొడవలూరు మండలం సంజీవనగర్ గ్రామం నందుగల సకల ప్రజల ప్రార్ధన మం దిరం 25 వ వార్షికోత్సవ వేడుకలు ఆది వారం ఘనంగా నిర్వహించినట్లు ఆ చర్చి పాస్టర్ ధల వాయి పుల్లయ్య (ఏసుబాబు) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఏడాది ప్రత్యేక ప్రార్ధ నలు పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటా మన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా చర్చి నందు ప్రత్యేక ప్రార్ధనలు చేశామ న్నారు. అలాగే స్థానిక టిడిపి నాయకులు బొల్ల సతీష్ గుంజి శ్రీకాంత్ సహకారంతో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా 500 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు సతీష్, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ టిడిపి మండల ఇన్చార్జ్ మంగమూరి శ్రీహరిరెడ్డి నేతృత్వంలో తాము సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా చర్చి వార్షికోత్సవ వేడుకల్లో భాగమవడం సంతోషంగా ఉందన్నారు.అలాగే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోలురాధ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు



**విడవలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలం వావిళ్ళ గ్రామంలో శ్రీ కొండూరమ్మ తల్లి ఆశీస్సులు మహాశివరాత్రి సందర్భంగా జిల్లాస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంత ఉత్సాహంగా జిల్లా పరిసర ప్రాంతాల నుండి ఎడ్ల యజమానులు వావిళ్ళ గ్రామానికి చేరుకుని జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి మాజీ ఎంపిటిసి 20 వేలు, రెండవ బహుమతి కమతం శ్రీనాథ్ యాదవ్ 16వేలు, 3,4,5 బహుమతులను గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వావిళ్ళ భగత్ సింగ్ యూత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లను విమర్శిస్తే సహించేంది లేదు



**వరికుంటపాడు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ను అనవసరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని వరికుంటపాడు మండల తెలుగుదేశంపార్టీ నేతలు అన్నారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలో టిడిపి నాయకుడు ఆంధ్ర బాలగురవారెడ్డి స్వగృహంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, గండిపాళెం ప్రాజెక్ట్ చైర్మెన్ వెంకటసుబ్బయ్య, మండల టిడిపి నాయకులు ఆంధ్ర బాలగు రవారెడ్డి, భోగినేని శ్రీనివాసులు నాయుడు, కామేపల్లి వెంకటరత్నం, గొడుగులూరి మాలకొండరాయుడు లు మాట్లాడుతూ ఇటీవల కొంత మంది ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాకర్లసురేష్ సం పాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని, సేవ చేయడం కొరకే అమెరికా నుండి వచ్చి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్టు రాకముసుపే కాకర్ల ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు విద్య, వైద్య సేవలను తన సొంత నిధులతో అందించారని కొనియాడారు. కొందరు తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుకోసం రేషన్‌బి య్యాన్ని ఎమ్మెల్యే అమ్ముకున్నారంటూ ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. ఎమ్మెల్యేకు వస్తున్న మంచిపేరును చూసి ఓర్చు కోలేక అలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని వారికి తెలుగుదేశంపార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సౌమ్యుడు, చదువు కున్న వ్యక్తి ,మంచిపేరుకు మారుపేరు అయిన ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్‌ను ఎవరు విమర్శి ంచినా వారికి తగిన శాస్తి జరిగేలా టిడిపి శ్రేణులు ముందుకు వస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, లోకేష్‌బాబులు ఎన్ఆర్ఐలను ప్రోత్సహించేందుకే ఉదయ గిరిలో బొల్లినేని రామా రావును కాదని కాకర్లసురేష్‌కు ఎమ్మెల్యే టిక్కెట్టు ఇచ్చారన్నారు. టిక్కెట్టు వచ్చిన తర్వాత కాకర్ల సురేష్‌కు తెలుగుదేశం కార్యకర్తలు, యువత తమ శాయశక్తులా కృషి చేసి 10వేల మెజార్టీతో గెలిపించారన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆగడాలు తట్టుకోలేక ఎంతో మంది తెలుగుదేశంపార్టీ వైపు నడిచారని అందువలనే ఉదయగిరి నియోజ కవర్గంలో టిడిపి సభ్యత్వాలు అత్యధికంగా నమోద య్యాయన్నారు. అంతేకానీ రేషన్ బియ్యం అమ్మ డం కోసమో లేక ఇతర ఆదాయాల కోసమో సభ్యత్వాలు చేయలేదని నేతలు పేర్కొన్నారు. ఉదయగిరి నియో జకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. అనంతరం టిడిపి నాయ కులు, కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలంటూ ఇన్‌చార్జ్ ఎస్ఐ ఇంద్రసేనారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో నాగేశ్వరరావ్, బొజ్జయ్య, దిలీప్, బాబు తదితరులు పాల్గొన్నారు.